దూరదృష్టి

మా తాతయ్య గొప్పవాడంటే - "మా తాతలు అంతకన్న గొప్పవాళ్ళు - మీ తాతకు ఏవిధంగానూ తీసిపోరు" అని పోట్లాట కొస్తారు చాలామంది. నిర్ణయాన్ని మనవలకీ, మనవరాళ్ళకీ వదిలేస్తాను. మా తాతయ్యకు మా తాతయ్యే సాటి. తన్నుగురించి ఎంతైనా చెప్పించుకోదగ్గ తాహతున్నవాడు మా తాతయ్య. అంతవరకూ రూఢిగా చెప్పగలను. పుట్టిన తర్వాత ఒకే ఒకటి రామరాజు రేడియో ప్రోగ్రాంమీద నేను కన్నకల యధార్థమైంది. కాని మా తాతయ్య కనిన కలలు చాలా యథార్థాలైనాయి.

"ఇట్లా కలకందాం" అనిబాగా ఆలోచించుకునే కల కనేవాడేమో మా తాతయ్య - లేకపోతే అంత బాగుండేటందుకు ఆస్కారం లేదు. నేను మాత్రం కలకంటున్నానని తెలిసి కలకంటున్నాను. అందుకే నా కలలు కన్‌స్ట్రక్టివ్ గా వుండటంలేదు. మా తాతయ్యలాగ కళ్ళు లేనివాళ్ళంతా చక్కని కలలు కంటారేమో- ఆ గోదావరిగట్టు, గతించిన మా తాతయ్య కబుర్లు నాకేదో వింతబలాన్నిచ్చి, బుజం తట్టి కూర్చోపెడతాయి.

శ్రావణమాసంలో ఒకరోజున మా తాతయ్యను గోదావరిస్నానం చేయించటానికి చెయ్యిపట్టుకుని నడిపించుకు తీసికొని వెళ్లాను. అది నా చిన్నతనం. అయినా నాకు బాగా జ్ఞాపకం. ఇంటికి తిరిగివస్తూ మా పొలందగ్గర చెలువుగట్టుమీద ఇద్దరం కాసేపు కూర్చున్నాం. అది కూడ నాకు బాగా జ్ఞాపకం. మా తాతయ్య గతించినా కాని అతను వేసిన మామిడిచెట్లు మాత్రం చింతలేకుండా ఎదిగిపోతున్నాయి. పొలంగట్టున పాకదిబ్బమీద కూర్చుంటే దూరంగా మావూరి కొంపలూ, గుడీ అన్నీ కనిపిస్తాయి.

నేను పుట్టని క్రితమే మా తాతయ్య గుడ్డివాడుట. నేను పుట్టిననాటి రాత్రి తనకు దృష్టివచ్చినట్లు కలవచ్చిందట. మగపిల్లవాడు జన్మించాడని తెలియగానే, తనకు దృష్టి పునః ప్రసాదితమైనట్లు, తిరిగి ప్రపంచాన్ని చూడవచ్చునని ఆనందించాడుట. నాకు కాస్త ఊహవచ్చినదగ్గర నుంచీ మా తాతయ్యకి చాలా సహాయంగా వుంటూ వచ్చాను. ఇంట్లో ఎవళ్ళపనుల్లో వాళ్లుంటె నేను మా తాతయ్యను కనిపెట్టుకొని అతనికి నేత్రద్వయంలా చూస్తూవుండేవాడిని.

ముసలాడు నన్ను కళ్ళను ప్రేమించినంత అభిమానంగా చూసేవాడు. 'నీకు గుడ్డితనం ఎట్లావచ్చింద'ని నేనెప్పుడూ తాతయ్యని ప్రశ్నించలేదు. నాకున్నపనల్లా అతనికి దారిచూపడమే. కొంతవరకూ అతనికి చూడడంలో సహాయపడిన నేను, చాలా ఎక్కువ చూడగలిగాను. అతనికి నేనేదైనా వర్ణించి చెబుతుంటే "బాబీ! అబ్బిగా: నేను రెండు విధాలా చూస్తానుగా! ఎట్లాగంటావేమో వృద్ధుడిగా ఒక రకంగా చూస్తాను. కుర్రవాడి నేత్రాలతో ఒక రకంగా చూస్తున్నాను." తన ఎముకలపోగు చేతితో నా తల నిమిరేవాడు.

నాతోడు వాళ్లు నాకంటె లోకువగా ఉండటం - చక్కని భాష, ఉచ్చారణ నాకు అలవడడం, పెద్దవాళ్లకు సైతం అసూయ కలిగించేలాగ నాకు తోడ్పడిన మా గుడ్డితాతయ్యకు ధన్యవాదాలు చెప్పుకోకుండా వుండలేను. రకరకాల మనుష్యులదగ్గర వాళ్ళ స్వభావాల్ని గట్టిగా పసిగట్టి మాట్లాడగలిగేతీరు మా తాతయ్యే అలవరచాడు. అతను అట్లా చేయటానికి కారణం అతను చూడగలిగిన పద్ధతి అదే అయివుంటుంది.

—అతను ఇంకా బాగా చూడటానికి నేనెంత ఎక్కువ ప్రయత్నించానో అంతగానూ అతను దారినపడ్డాడు. అతడు నన్ను పసివాని నేత్రాలతో చూడవలసిందనీ, వృద్ధుని మేధను పెంపొందించుకోవాలని హెచ్చరించేవాడు - ఏ వస్తువైనా చూస్తే దాని తత్వాన్ని గ్రహించగలిగేటట్లుండాలని, వ్యర్థంగా చూడకూడదని చెప్పేవాడు.

మా వూరు ఎవరో ఉత్తరాదిస్వాములవారు వస్తున్నారని మా తాతయ్యకు ఎవరో చెప్పారు. అప్పటినుంచీ మా తాతయ్యకు ఏమీ తోచకుండాపోయింది. "స్వాములవారు వచ్చినప్పుడు ఉత్సవం ఎట్లా వుంటుందో తెలుసా?"అన్నాడు.

అతన్ని నేను "నువ్వు ఎప్పుడైనా స్వాములవారిని చూశావా" అని అడిగాను. "లేదు"అని నిట్టూర్చి "నేనింతవరకూ ఉత్తరాదిస్వామిని చూడనేలేదు - చూడాలని చాలారోజుల్నించి వుంది - స్వాములవార్లు కొద్దిమందే వుంటారు. వాళ్లు ఎక్కడ పాదం పెడితే అక్కడ పవిత్రమౌతుంది"—

"వాళ్లు చాలా పెద్దవాళ్లా తాతయ్యా"" అని అడిగాను.

"ఎంత తెలివితక్కువవాడివిరా! నువ్వెప్పుడూ విననేలేదా?"

"వాళ్లూ మనుష్యుల్లాగనే వుంటారా తాతయ్యా; మనలాగనే పుట్టారా?"

"అంతే - మనలాగ వాళ్లూ అమ్మకడుపున పుట్టినవాళ్ళే - కాని వాళ్ళలో గొప్ప దైవత్వం వుంది. ఇహానికి సంబంధించనిది"—

స్వాములవారు వచ్చారు. మా వూరికి స్వాములవారు రావడం అదే మొదలు. నేనూ మా తాతయ్య బోర్డుస్కూలు అరుగుమీద కూర్చున్నాం. ఎప్పుడొస్తారో స్వాములవారని, అవైపే చూస్తూ కూర్చున్నాం.

గ్రామవాసులు గుంపుగా వస్తూ స్వాములవారిని తీసికొస్తున్నారు. నేను మా తాతయ్య చెయ్యి పట్టుకుని - "అరుగో" - కంగారుగా అన్నాను. ముసలాడు శూన్యనేత్రాలతో వంతెనదాటి వెళ్ళే జనసమూహంవైపు చూచాడు - వంతెనమీదనుండి వెళ్ళేటప్పుడు నాకు స్వాములవారు బాగా కనిపించారు. దగ్గరలో మా తాతయ్య కనిపించినంత స్పష్టంగానూ స్వాములవారు నాకు కనిపించారు. చక్కని గడ్డం, జడలు, విశాలమైన నుదురు, పెద్దముక్కు, కాషాయం అంగరకా, చేతిలో కమండలం అన్నీ వున్నాయి. పొట్టిగా వున్నాడు. మా తాతయ్య ప్రక్కగా నిలబడి అటే చూస్తూ

మాట్లాడకుండా, "ఈ చిన్న మనిషేనా స్వాములవారు-మా తాతయ్య ఊళ్ళో వాళ్ళూ ఇన్నాళ్ళూ వస్తాడు వస్తాడను కునేది?" అనుకొన్నాను. మా తాతయ్య ఉండబట్టలేకపోతున్నాడు. స్వాముల వారిని తనకి వర్ణించమని అడిగాడు. చాలా నిమిషాలవరకూ నేనేమీ మాట్లాడలేదు. అతను తొందరపెట్టాడు. "అబ్బాయీ! చెప్పవేంరా? నువ్వు బాగా చూశావా? చెప్పు! ఊళ్ళోవాళ్ళు ఆయనకు సాష్టాంగ పడ్డారా లేదా?"

"అంతా చేశారు తాతయ్యా-అట్లానే చేశారు"-అన్నాను యాంత్రికంగా.

"నేను చెప్పినది మా తాతయ్య దాహం తీర్చలేకపోయింది. మనిషి ఆకారం ఎట్లా వుంటే అతనికి అట్లా యథాతథంగా వర్ణి'చాలి.

"ఆయన ఏం కట్టుకున్నాడో చూశావా?" అని అడిగాడు ఆశగా. "ఎట్లా చూశాడు! ఎన్నేళ్ళుంటా యేమిటి?-కొంచెం చెప్పు. నువ్వొక్కడివే ఆనందించకు-నువ్వొక్కడివీ చూసి సంతోషిస్తే సరిపోయిందా? ఈ సమయం కోసమేకదూ ఇన్నాళ్ళూ నేను కనిపెట్టుకు కూర్చుంట! నువ్వు తొరగా చెపితే చూడ గలుగుతాను."

అతనిలోని ఏదో ఆతురత నన్ను కదిలించింది. చెప్ప సారంభించాను. "చాలా పొడుగ్గా, లావుగా, మన ఇంటి కప్పుఎత్తున వుంటాడు. ప్రసన్నమైన గుండ్రని ముఖం. గడ్డం దట్టంగా నల్లగా తారులాగుంటుంది. గుండెలదాకా వుంది."

ముసలాడు వణుకుతున్నాడు. అతని కళ్ళనుండి నీళ్ళు జారి ముసలిగడ్డాన్ని తడిపి నాయి. జనసమూహం గుడిదగ్గరనుండి అట్లా వూళ్ళోకి వెళ్ళిపోయింది.

"మళ్ళీ ఆగిపోయావేం-చెప్పు-నువ్వు చెప్పటంలేదు. మళ్ళీ నువ్వొక్కడివే చూసి ఆనందిస్తున్నావ్! చక్కని అంగరకా ధరించాడా? ఇంకేం వున్నాయి" ముసలాయన తెగతొందరపడ్డాడు-"తాతయ్యా, అతని చేతిలో బంగారపు కఱ్ఱ వుంది. అంగరకా చాలా పొడుగాటిది. అంగరకా చివరలు నేలకు తగుల్తున్నాయి. అతని తలనిండా ఎంతో అందమైన వస్త్రాలు చుట్టబడివున్నాయి."

"అతను ఎట్లా నడుస్తున్నాడురా" అని బలవంతపెట్టాడు ముసలాడు. "అతని దండం పెద్దది. పట్టుకునేచోట వెండితో చేశారు. అతను నెమ్మదిగా నడిచాడు తాతయ్యా! అతను తొడిగిన పావుకోళ్ళు ఎంతో నెమ్మదిగా నేలను తాకేవి. ఇంతకు ముం దెప్పుడూ నువ్వు అంత నెమ్మదిగా



అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవుటను అతిమూత్రవ్యాధిఅంటారు. (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్‌సులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర. ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది దీనికి పత్యం లేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రీసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహామచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

గనోక్వెల్

అన్నిసెగలకు గంటలలో గుణము

ఈశ్వర ఫార్మశీ రాజమండ్రి.

నడిచిన మనిషిని చూసివుండవు తాతయ్యా!"

"అప్పుడు వూళ్లోవాళ్లు ఏంచేశారురా?"

"స్వాములవారు వరసగా అందరినీ ఆశీర్వదించారు. ఆయన తన కుడి చేతి రెండు వేళ్ళతో వాళ్ళనందరినీ పైకెత్తుతున్నాడు. గాలివాటుకి వాలే వరివెన్నులా జనం ఆయనకు సాగిలపడుతున్నారు"—అట్లా నేను తాతయ్య కళ్ళతో స్వాములవారిని చూస్తూ, స్వాములవారు గుడిలో ప్రవేశించేవరకూ ఉన్నాను. అప్పుడు తాతయ్య చెయ్యి పట్టుకున్నాను. "స్వాములారు గుళ్ళోకి వెళ్లిపోయారు తాతయ్యా, మన మిక పోదాం"—

"సరే నడు" అన్నాడు తాతయ్య.

—తాతయ్యను వదలి ఒంటరిగా కూర్చున్నప్పుడు అతన్ని మోసపుచ్చినందుకు నాపై నాకు చాలా అసహ్యంవేసింది. ఆ స్వాములవారు ఎట్లా ఉన్నాడో అట్లా వర్ణించివున్నట్లైతే ఎంత బాగుండును! స్వాములవారు బాగా లేకపోయినా తాతయ్యకు సంతోషమే.

—చెరువుగట్టున ప్రొద్దున్న స్వాములవారిని గురించిన నిజం తాతయ్యకు చెప్పేద్దామనుకున్నా. అదే సరైనస్థలం, సమయం అనిపించింది - ఎట్లా ఉపక్రమించాలో తెలియటంలేదు. మాటలకోసం వెతుకుతున్నాను. నేను మళ్ళీ స్వాములవారిని గురించి చెప్పినా ఇంతకుముందు అబద్ధం ఆడలేదన్న విషయం తెలీయాలి. అందులోనూ నా ఒక్క కళ్ళతోనే చూడలేదు, మా తాతయ్య కళ్లతోకూడా చూశానాయె! సరైన మాటలకోసం వెదుకుతూ ఎదురుగా చెరువులోకి, ఏమీ తోచక పైకి ఆకాశంకేకీ చూశాను - ఆకాశంలో నల్లగా కారుమేఘం, ప్రక్కగా తెల్లగా మరో మేఘం కనిపించాయి. అవి మేఘాలులా కనిపించాయి కాని అవి నిజంగా మేఘాలు కావు. కొంచెం పరీక్షగా చూశాను. ఆ రెండు మేఘాలులా ఉన్నవి. ఒక దానితో మరొకటి కలియబడుతున్నవి. సంకుల సమరం అప్పుడే ప్రారంభమయ్యేట్లున్నది. చూస్తూండగానే అవి వేరు వేరుగా విడిపోయినవి. అవి సమంగా పరుగెడుతున్నాయి. అవి పక్షులని తేలింది. కొన్ని కాకులు అక్కడనుండి తప్పుకొన్నాయి.

"తాతయ్యా! చూడు, చూడు!" నేను తొందరగా తాతయ్య భుజం తట్టాను. ముసలాడు తనచేతిని చూపులేని మసక కళ్ళమీదికి పోనిచ్చి తన ముందున్న శూన్యాన్ని పరికించ నారంభించాడు.

"ఏంరా అది? ఏం జరిగిందేం?"

"వేలకు వేలు గ్రద్దలూ, రాబందులూ! అబ్బ!"—

"ఏం గ్రద్దలురా? ఎక్కడున్నాయి?"

"పొలంలో—

"ఎప్పుడొచ్చాయి?"

"ఇప్పుడే వచ్చాయి - రాబందులూ, గ్రద్దలూ పోటీగా పోట్లాడుతున్నాయి"-

ముసలాడు నాచేతిని తీసికొని అతిగా వణక నారంభించాడు. అతని కళ్లు పక్షుల మూక వున్నవైపు చూస్తున్నాయి.

"జాగ్రత్తగా చూడరా! ప్రతీదీ చెప్పు - అక్కడ యుద్ధం జరుగుతుంది. అవిప్పుడు పోట్లాడతాయి - ఇదో సూచన సుమా!"

"ఎవరు పోట్లాడతారు తాతయ్యా?"

"గ్రద్దలూ, రాబందులూ - తెల్లవాడూ, నల్లవాడూ - యుద్ధం. ఇప్పుడే నువ్వు జాగ్రత్తగా చూడాలి, నువ్వుమాత్రం నన్ను మరచిపోకుసుమీ, నేనూ చూడాలి; ఇదో శకునం!"

ముసలాడు ఇంకా మాట్లాడుతూనే వున్నాడు. రెండు రాబందులూ, రెండు పెద్ద గ్రద్దలూ ఒకేసారి పైకెగిరి పొలాల మీద రెండుకొండ్లు తిరిగినయి. చెవి బ్రద్దలయే టంతటిగోల పెద్దగ్రద్దలనుంచి వినిపించింది. తాతయ్య వణుకుతూ నా చెయ్యి మరి కొంచెం గట్టిగా పట్టుకున్నాడు. "అది యుద్ధంగోల!" అతని గొంతు వణికింది.

"ఆ పెద్దగ్రద్దలు తమ సంకేతాల్ని తెలియచేశాయి."

అ పక్షులు ఏమిటో వెఱ్ఱిగా ఒకదానొకటి దూసుకుపోతున్నవి. సంగరరంగం సృష్టించాయి. వెయ్యి మెషిన్‌గన్‌లు ఒకేసారి పేల్చిన చప్పుడైనది. కల్లోల తరంగసాగరంగా వున్నది ఆకాశం.

"పెద్దగ్రద్దలు నెగ్గుతున్నాయా?" ముసలాడు అడిగాడు.

"ఏమిటో చెప్పటం కష్టం తాతయ్యా! అంతా కలగా పులగంగా వుంది. చూడటానికి బహు భయంకరంగా వుంది సుమీ"

కొన్ని రాబందులు కోపంగా గ్రద్దల మీద విరుచుకుపడ్డాయి. ముక్కులను నేలకు రాస్తూ, రెక్కలు నేలకు కొడుతూ కోపోద్దీపకములైన గ్రద్దలు కుపాక్కారావం చేస్తున్నవి.

ఏదో గుర్తువచ్చిన వాడిలా, లేచి నిలబడి, తడబడుతూ "ఏమిటి సంక్షోభం?" అన్నాడు తాతయ్య. "గ్రద్దలు నెగ్గితీరాలి"

అన్నాడు ఖచ్చితంగా "గ్రద్దలు నెగ్గుతున్నాయా ?—"

"ఇంకా బాగా ఏదీ తెలియటం లేదు! ఇప్పుడప్పుడే చెప్పటం కష్టం"-నాఅంతట నేను ఉద్వేగంతో ఊగిసలాడాను. ఆ పరిస్థితిలో ఎవళ్ళైనా అంతే నేమో! ఆకల్లోల వాయుమండలంనుండి రాబందులు క్రిందకు పడినాయి. కాని చాలా గ్రద్దలు ఆ రాబందుల ముక్కులతో పొడవబడి రక్తాలు కక్కినాయి.

"గ్రద్దలపని బావుందా?" మళ్లీ ముసలాడు ఆతురత కనబరచాడు.

"ఆగు తాతయ్యా! ఆగు"—

కాని అది ఏమీ లాభం లేదు. గ్రద్దలను రాబందులు ఓడించివేసినాయి. కొంచెం గట్టిగా గాలివేస్తే అక్కడనుండి పోజూస్తున్నాయి. వానిలో ఇంకాకోపం చావలేదు.

బ్రతికి మిగిలిన గ్రద్దలుఅన్నీ నెమ్మదిగా అక్కడినుండి పారిపోవటంతో గోల అణిగిపోయింది. కొన్ని నిమిషాలకి నెగ్గిన రాబందులు గుండ్రంగా ఆకాశంలో తిరగనారంభించాయి తమ శత్రువులు గ్రద్దలతోబాటు తోటి రాబందులు కూడ పొలాల్లో చచ్చిపడివున్నా, రాబందులు తమదారిన ఎగిరిపోయినాయి. అప్పుడప్పుడు క్షతగాత్రమైన రాబందుల్లో ఒక్కొక్కటి బాధను భరించలేక చచ్చి నేల కొరుగుతున్నది.

మేఘాల చాటునుండి సూర్యుడు క్షతగాత్రమైన పృథ్వీస్థలిపై ఉదయించాడు. తిరిగి వాతావరణం స్వేచ్ఛగా ఊపిరి పీల్చసాగింది. ఎక్కడివక్కడ ఇరుక్కుపోయిన జంతుజాలం భయపడుతూ పైకి వచ్చి చచ్చిపడివున్న పక్షులకేసి అనుమానంగా చూస్తూ, రక్తసిక్తమైన పసిరికపై వేడిశ్వాసలు వదులుతున్నాయి.

"అంతా అయిపోయింది తాతయ్యా!" ముసలాడు మాట్లాడలేదు. తాతయ్యకేసి చూశాను. అతని దృష్టి ఆపసిరిక రంగస్థలివైపే ఉన్నది."

"గ్రద్దలు నెగ్గాయి తాతయ్యా!" ఎందుకో, నేను చెప్పినది నాకే పదే పదే వినిపించసాగింది.

"అయితే విజయం మనదే." ముసలాడు నావైపు తిరిగాడు. "నే నిప్పుడు తృప్తిగా చచ్చిపోవచ్చు - పరపీడక పరిపాలన మన దేశంలో అంతిమ దశకు వచ్చినదని భావిని సూచిస్తున్నది."

అతన్ని నేను చెయ్యి పట్టుకొని జాగ్రత్తగా ఇంటికి తీసికొనివెళ్ళాను. "వర్గపోరాటానికి అంతం ఎప్పుడో?" ఎప్పటికప్పుడే అడుగుదామనుకుంటూనే మరచిపోయాను-తరవాతకొన్నాళ్లకి మాతాతయ్య ఈ ప్రపంచాన్నే మరిచిపోయాడు. ★

తెలుగు క్రాసువర్డు పజిలు నెం 2.

గ్యారంటీ బహుమతులు రూ 1000 తప్పక గెలవండి.

రైటు ఆన్సరుకి 500/- ఒకతప్పుకి 250/- రెండుతప్పులకు 150/- మూడుతప్పులకు 100/-

బహుమతులిచ్చే సొమ్ము, కీసొల్యూషను, కాకినాడ కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకిలో డిపాజిట్టు చేయడమైనది.

ఆధారములు ముగింపు తేదీ 28-8-52 ఆధారములు



అడ్డము

1. మొన్న జరిగిన అందాల పోటీలో పాల్గొని యీ బిరుదమును పొందుటకు చాలమంది మన ఆడవారు చులకనగా చూచిరి.
2. తల్లితరువాత తల్లి.
4. చాలమందిధనికులు దీనికే డబ్బు ఎక్కువ ఖర్చు చేయుచున్నారు.
5. కొందర అభిప్రాయములో పజిలు సంస్థను యీవిధముగా పాటించుట పొరపాటు.
8. సముద్రమున కెల్లప్పుడు ఇది యుండుట సహజము.
9. మనబిడ్డ మనకెంత ముద్దో దీనిబిడ్డ దీనికంత ముద్దు.
10. ఇది లేనివాడు నిర్జీవి.
11. సహజముగ యువకులు సినీమా-చిత్రాలలో నటీనటులను చూచి యిది పొందుదురు.
13. జన్మించినను ప్రాణము లేనిది.
15. ఇది సన్నముగాయున్నవారు అందముగా యుంటారు.
17. దీనిని వనములో స్వేచ్ఛగా తిరగనీయకుండా పట్టుకోవడము చాల పాపమంటారు.
21. యూరప్ స్త్రీలవలె మనదేశపు స్త్రీలు కూడదీనిలోప్రాముఖ్యతవుండుటమంచిది.
22. దేవతలలో నొకడు.

నిలువు

1. నటనలో చాతుర్యముగల సినీమాతార.
3. భగవంతుని దీనితో ఆరాధింతురు.
4. ఇది తినగతినగ తీపి అంటారు.
6. మనకు స్వతంత్రము వచ్చుటచే వీటిని విసర్జించుట భావ్యము. (షూటు, బూటు)
7. ఇది లేనిదే దర్జీవారికి పనిసాగదు.
9. ఇది పొందినవారు రాణించరు అంటారు.
12. సస్యానుకూలముగ యిది లేకపోవడము వల్ల పంటలు సరిగా పండవు.
14. మన అవయవములలో యిది యొకటి.
16. మానవజన్మ ఎత్తినవారు యెప్పటికైనా యిది పొందుటకు ప్రయత్నించవలెను.
17. నక్షత్రములలో నొకటి.
18. ఇది చిన్నదైనను దీని అవసరము లేకుండా గృహస్థులు మసలుట కష్టము.
19. తండ్రి, తండ్రి.
20. దీని అవసరము సంసారికేకాని సన్యాసికి లేదు.
21. వధూవరులకు యిది సరిగా కుదరనప్పుడు వివాహము చేయరాదు.

నిబంధనలు: ప్రవేశరుసుము కూపను 1 కి 0-8-0 చొ॥ గాని మూడుకూపన్లు 1-0-0 చొ॥న గాని ఎన్నియైనను తెల్లకాగితముపై గళ్లుగీసి వ్రాసిపంపవచ్చు. ఒక్కరు ఒక్క బహుమతికంటె యెక్కువ పొందుటకు అర్హులుకారు. ప్రవేశరుసుము మనియార్డరుద్వారాగాని క్రాసుచేయని పోష్టలు ఆర్డరుద్వారాగాని ముగింపు తేదీనాటికి చేరేలాగున పంపాలి. కొట్టివేతలు, తుడుపులు, దిద్దుపాట్లుయున్న కూపన్లు రద్దుచేయబడును. అచ్చుకూపన్లు కావలసినవారు మాకువ్రాసిన యెన్నియైనా ఉచితముగా పంపుదుము. మా అనుమతిపై వ్రాస్తే నెం 2 తెలుగు పజిలు గైడు కావలసిన 0-4-0 పోష్టుబిళ్ళలు పంపినవారికి పంపెదము.

మా నెం 1 ఫలితములు, బహుమతులు పొందినవారి జాబితాయున్ను 10 తేదీ ఆంధ్రపత్రికలో ప్రచురించెదము. నెం 2 ఫలితములు నెం 3 తో ప్రచురించెదము.

ఏజంట్లు కావలెను.

విలాసము: మేనేజరు,

తెలుగు క్రాసువర్డు పజిలు

కాకినాడ.